క్లుప్తంగా

న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



మాచర్ల: నియోజకవర్గంలో మదర్ థెరిస్సా సేవా సమితి తరఫున ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్న సేవా సమితి సేవలు మరువలేనివని వ్యవస్థాపక అధ్యక్షులు మోపూరు రాయపరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి కార్యాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. నాగిరెడ్డి, రాయపరెడ్డి మాట్లాడుతూ సమాజసేవకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జక్కిరెడ్డి మల్రెడ్డి, గాదె కిరీటిరెడ్డి, మోరా భాస్కర్‌రెడ్డి, అందుగుల జోజి, కసిరెడ్డి శాంతిరెడ్డి, పాపిరెడ్డి, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మహేష్, అందుగుల చంద్రయ్య పాల్గొన్నారు.

కొత్తూరులో హస్తకళా ప్రదర్శన



విజయపురిసౌత్: మాచర్ల మండలం కొత్తూరులో విజయవాడకు చెందిన హస్త కళా సేవా కేంద్రం, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హస్తకళ ప్రదర్శన– శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. హస్తకళల తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి మద్దిగపు అచ్చిరెడ్డి, హస్తకళ సేవా కేంద్ర సంచాలకులు ఎం.షరీఫ్, కె.సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్, రచయిత పున్నా కృష్ణ మూర్తి, హస్త కళాకారులు రామారావు, నాసరయ్య, రమేష్, కృష్ణజ, ఏలే వెంకటేశ్వర్లు, తిరుమలరావు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యసేవలు అభినందనీయం



మాచర్ల: ఉత్తమ సేవలందిస్తూ పేదలందరికీ ఎప్పటికప్పుడు వైద్యాన్ని చేస్తూ కష్టపడుతున్న మాచర్ల కమ్యూనిటీ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది అభినందనీయులని జిల్లా వైద్యశాఖాధికారి బి.రంగారావు అన్నారు. శనివారం పట్టణంలోని కమ్యూనిటీ ఆస్పత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. రంగారావు, సావిత్రి దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పేదలకను గుణంగా పనిచేయటం ఎంతో మంచి పరిణామమన్నారు. ఇటువంటి వైద్యులు దొరకటం ఎంతో సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బత్తుల ఏడుకొండలు, నియోజకవర్గ ప్రభుత్వాసుపత్రుల గౌరవాధ్యక్షులు డాక్టర్ రామకోటయ్య, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఉదయభాను, వైద్యులు విజయలక్ష్మి, జయప్రకాష్, దినేష్, రేవతి పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

జెట్టిపాలెం(రెంటచింతల): విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.పాపయ్య అన్నారు. శనివారం మండలంలోని జెట్టిపాలెం గ్రామ శివార్లో నున్న ఏపీ మోడల్ స్కూల్, కళాశాలలో ఐటీ అండ్ ఐటీ ఈఎస్ బ్యాంకింగ్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించి వారికి బ్యాంక్‌లో ఏటీఎం ఎలా వినియోగించుకోవాలో, దొంగనోట్లను ఎలా గుర్తించాలో, నగదును ఎలా జమ చేయాలో, బ్యాంక్ నుంచి నగదును ఎలా తీసుకోవాలో తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్య జిల్లా సమన్వయకర్త అయ్యప్ప స్వామి, ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, స్వప్న పాల్గొన్నారు.

లారీ ఢీకొని వాహన చోదకుడి మృతి

పిడుగురాళ్ల: లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో వ్యక్తి మృతి చెందిన ఘటన పిడుగురాళ్ల మండలంలోని తుమ్మలచెరువు అడ్డరోడ్డు వద్ద శనివారం నిర్వహించారు. పట్టణ ఎస్‌ఐ బీవీ కృష్ణారావు తెలిపిన వివరాలు.. దుర్గి మండలం శ్యామరాజుపురం గ్రామానికి చెందిన బొల్లా ప్రభాకరరావు(45)తో పాటు అతని స్నేహితుడు బత్తుల శివ ఇద్దరు ద్విచక్ర వాహనంపై తుమ్మలచెరువు గ్రామం వైపు వెళ్తుండగా దాచేపల్లి వైపు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో ద్విచక్ర వాహనం వెనుక వైపు ఉన్న బొల్లా ప్రభాకర్‌రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. పిడుగురాళ్ల ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న బత్తుల శివ తలకు బలమైన గాయం కావటంతో పిడుగురాళ్ల పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల: మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవుతారని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో పరిపాలన చూశారని, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పరిపాలన ఏ విధంగా ఉందో చూసి ఓటు వేయాలని కోరారు. ప్రాంత, రాజకీయాలను చూస్తూ పెద్ద వాళ్లు అయ్యారని, గత పాలనను, నేటి పాలను చూశారని, ఏ పాలన ఏ విధంగా ఉందో మీరే గ్రహించాలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం చాలా కష్టమని, పాదయాత్ర చేస్తున్నప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.2 వేలు పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చాడని, వెంటనే చంద్రబాబునాయుడు ఇచ్చాడని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.3 వేలు విడతల వారిగా ఇస్తానని చెప్పి ఇప్పుడు రూ.3వేలు చేశారని ఆయన తెలిపారు. గతంలో పెన్షన్ కోసం 5 గంటలు వేసి ఉండి రూ.1,000 పెన్షన్ తీసుకునే వారని, కానీ సీఎం వైఎస్ జగన్ సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఇంటికే పెన్షన్ నగదును అందజేస్తున్నారని వివరించారు. మేము వస్తే వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ తీసివేస్తామని చంద్రబాబు నాయుడు చెబుతున్నారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మరలా వస్తే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాడని, ఇంటింటికి పెన్షన్ అందిస్తారని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎన్నిక అవుతారని ఇంటికే పెన్షన్ వస్తుందని చెప్పారు. ఇంటింటికి కొళాయిలు వచ్చాయని, వీధుల్లో నిలబడి నీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి కృష్ణాజలాలు అందిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా రోడ్ల అభివృద్ధి చేశామని తద్వారా ట్రాఫిక్ సమస్య పరిష్కారం అయిందని గుర్తు చేశారు. పిడుగురాళ్ల పట్టణంలో ఒక హాస్పిటల్ ఉండేది కాదని వైఎస్సార్ సీపీ వచ్చిన వెంటనే జానపాడు రోడ్డులో, లెనిన్ నగర్‌లో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేశామని వివరించారు. అదేవిధంగా మెడికల్ కాలేజీ ప్రారంభం అయితే కాలి నొప్పి నుంచి గుండె నొప్పి వరకు ఇక్కడే వైద్యంతో పాటు, మన పిల్లలు వైద్య విద్యకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దీన్, పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు జి.పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

అవ్వాతాతల ధైర్యం సీఎం జగన్..

పిడుగురాళ్లరూరల్: అవ్వా తాతలు ధైర్యంగా ఉన్నారంటే దానికి కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని జానపాడు, గుత్తికొండ గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ఈ రోజు అవ్వాతాతల మోములో చిరునవ్వుకు కారణంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. టెన్షన్ లేకుండా ఉదయాన్నే పెన్షన్ తలుపు తడుతుందన్నారు. గతంలో ఎండలో నిలబడి గంటల తరబడి వేచి ఉండాలని నేడు అది లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాశయ్య, పార్టీ మండల కన్వీనర్ కాశయ్య, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీలు గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సాతులూరి బాబు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఉన్నం నరసింహారావు ,కొరాారు నరసింహారావు, పల్నాడు జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ ఉన్నం శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ రామారావు, రామ కోటేశ్వరరావు, రామాంజనేయులు, సాంబశివరావు పాల్గొన్నారు.

లోన్‌యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

రెంటచింతల: సైబర్ క్రైమ్, లోన్‌యాప్‌లపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ శనివారం తెలిపారు. ఆత్యాశతో నేరాలకు పాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలియని నంబర్ల(గుర్తుతెలియని వ్యక్తులు) నుంచి వచ్చే మేసేజ్‌లకు స్పందించి వారు అడిగిన వాటికి సమాధానం ముఖ్యంగా బ్యాంక్ వివరాలు(ఓటీపీ) చెప్పవద్దన్నారు.

నేడు బిట్స్ పరీక్షపై అవగాహన

పిడుగురాళ్ల: 10వ తరగతి విద్యార్థులకు బిట్స్ పరీక్షపై అవగాహన సదస్సు కారంపూడి మండలంలోని చిన్న గార్లపాడులోని జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు అనసూయ సేవా మాత సేవా సమితి ట్రస్ట్ సభ్యులు కె.శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టీపుల్ ఛాయిస్ వంద బిట్స్‌పై పరీక్ష నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. లెక్కలు 30, పీఎస్ 15, ఎన్ఎస్ 15, తెలుగు 10, 10 హిందీ, 10 ఇంగ్లీష్, 10 సోషల్ ఉంటాయని చెప్పారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి రూ. 10,000, 5000, 3000 అందజేస్తారని తెలిపారు.

బొబ్బరా... నల్లతామర పురుగు నివారణకు చర్యలు



మిర్చితోటను పరిశీలించి రైతులకు తెగుళ్లపై అవగాహన కల్పిస్తున్న గురజాల ఉద్యాన శాఖ అధికారి మోహన్

రెంటచింతల: ఖరీఫ్‌లో సాగు చేస్తున్న మిర్చి పంట కు సోకిన బొబ్బరా తెగులు(జెమినీ వైరస్), నల్ల తా మర పురుగు సస్యరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు గురజాల ఉ ద్యాన శాఖ అధికారి వై.మోహన్ అన్నారు. శని వారం రెంటచింతల, పాలువాయి, పశర్లపాడు తదితర గ్రామాలలో మిర్చి పంటలను ఆయన పరిశీలించారు. ఈ తెగులు పొలం అంతా వ్యాప్తి చెంది పంట పెరుగుదల నిలిచి పోయి ఉన్న పూత రాలిపోవడమేకాక మరల పూత వచ్చే అవకాశం తగ్గుతుందని, మొక్కలు కూడా బిడసబారిపోయి పంట దిగుబడి ఎకరాకు 50 శాతం వరకు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తెల్ల దోమవలన బొబ్బెర తెగులు వ్యాపిస్తుందని ఈ వైరస్ మిర్చికి సోకకుండా పొలం చుట్టూ జొన్న, మొక్కజొన్నను 2, 3 సాళ్లు వేసుకోవడం మంచిదని సూచించారు. ఇలా వేసుకోవడం వలన 50 నుంచి 60 శాతం వరకు తెల్లదోమను కచ్చితంగా నివారించవచ్చన్నారు. తెల్లదోమ, తామర పురుగుల ఉధృతి ఉన్నట్లు గమనించిన వెంటనే ఎకరాకు 30 నుంచి 40 జిగురు అట్టలను పెట్టుకుని 20 రోజుల కొకసారి మార్చుకోవడం ద్వారా కొంత వరకు వాటిని అరికట్టవచ్చని కోరారు. వాటి నివారణకు వేప నూనె 1000 పీపీఎం ఎకరాకు 400 ఎంఎల్‌ను, మెటరైజం ఎకరాకు 500 ఎంఎల్, బవేరియా బస్సియానా 500 ఎంఎల్ ఎకరానికి, వర్ లకాని 500 ఎంఎల్ ఎకరానికి వీటి అన్నింటిని ఒక కేజీ బెల్లం కలిపి డ్రమ్ములో 100 లీటర్ల నీటిలో 24 గంటలు నానబెట్టి పొలానికి పిచికారి చేసుకోవాలన్నారు. ఇలా మూడు సార్లు పిచికారి చేయడం వలన రసంపీల్చే పురుగు, లద్దే పురుగు వాటి లార్వా కొసస్థ దవలు కూడా నివారించవచ్చన్నారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి 19–19–19–గమ్మో కలిపి ఎకరాకు ఒక కేజీ స్ప్రే చేసుకోవాలని సూచించారు. ఎకరాకు అర కేజీ ఫార్ములా–6ను ప్రతి 20 రోజులకు ఒక సారి పిచికారి చేయడం వలన సూక్ష్మపోషకాల లోపాన్ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ పశర్లపాడు ఉద్యాన సహాయకులు శంకర్ నాయక్, చక్రి, వెంకటేశ్వర్లునాయక్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రామోదయం



పశర్లపాడులోమాట్లాడుతున్న పీఆర్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి

పశర్లపాడు(రెంటచింతల): గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికే గ్రామోదయం కార్యక్రమాన్ని తలపెట్టినట్లు పీఆర్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పశర్లపాడులో గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలలో పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్యదర్శి బాలునాయక్‌కు సూచించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఎస్టీ, ఎస్సీ కాలనీలలోని బడిఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ పాఠశాలలను నాడు– నేడు పథకం ద్వారా కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సేకరించిన తడి, పొడి చెత్తల ద్వారా వర్మీ కంపోస్ట్ ఎరువును తయారుచేయడం ద్వారా గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని, ఈ కంపోస్ట్‌ను తక్కువ ధరకు స్థానిక రైతులకే అందించడం ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి షేక్ హసాన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు గొట్టం చిన్న బ్రహ్మారెడ్డి, ఈఓపీఆర్డీ కె.అనంత కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రా రెడ్డి, ఆర్ఐ దాసరి కాంతారావు, వీఆర్వో షూకూర్, ఏపీఎం జయచంద్ర పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ పుల్లారావు

రెంటచింతల: క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించే బీఎల్‌ఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని తహసీల్దార్ కె.పుల్లారావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు ఈవీఎంలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో బీఎల్‌ఓలు అప్రమత్తంగా ఉంటూ ఈవీఎం పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈవీఎంలు పనిచేయకుండా మోరాయించిన వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వివిధ రాజకీయ పార్టీల ఒత్తిడికి లొంగకుండా ఎన్నికల సంఘం నియామావలి ప్రకారం ఉన్నతాధికారుల సూచనల మేరకు అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో డెప్యూటీ తహసీల్దార్ జె.రాజారావు, ఆర్ఐ దాసరి కాంతారావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



అంబాపురంలో పింఛన్ అందిస్తున్న దృశ్యం

గురజాల: ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారని జెడ్పీటీసీ ఆరికట్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంబాపురం సర్పంచి పాశం హనిమిరెడ్డి, పల్లెగుంత సర్పంచి వంకాయలపాటి మల్లయ్య, గంగవరంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ పీర్ అహ్మద్, చలవాది నారాయణ, చర్లగుడిపాడులో వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సీనియర్ నాయకుడు కావూరి అంజిబాబు, సర్పంచి బత్తుల ప్రసాద్, పులిపాడు గ్రామంలో ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ, షేక్ నాగులుమీరా ఆధ్వర్యంలో పింఛన్‌లు పంపిణీ చేశారు.

ఇంటి వద్దకే సంక్షేమం ఘనత సీఎం వైఎస్ జగన్‌దే



వేమవరంలో పింఛన్ అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు

మాచవరం: మండలంలోని వేమవరం, మాచవరం, తురకపాలెం, చెన్నాయపాలెం, మల్లవోలు, కొత్తగణేశునిపాడు, గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు ఉత్సవాల్లో భాగంగా శనివారం గ్రామ సభలు నిర్వహించి, పింఛన్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జె.శివాయాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు దారులు పింఛన్లు తీసుకోవాలంటే గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద రోజులు తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఉండేదని చెప్పారు. కానీ నేడు వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటికి వద్దకే వచ్చి పింఛన్ నగదు ఇవ్వడంతో అవ్వా తాతలు, వికలాంగులు, వితంతువులు, పలు రకాల పింఛన్‌దారులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ వరప్రసాద్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మీరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అనిల్‌కుమార్, వైస్ ఎంపీపీలు నన్నేషైదా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా పింఛన్ల పంపిణీ

దాచేపల్లి: మండల వ్యాప్తంగా పించన్ల పంపిణీ సంబరాలు శనివారం జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలతోపాటు, నగరాల్లో ప్రజాప్రతినిధులు, వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పించను నగదు రూ. 3వేలకు పెంచడంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలనపై పింఛను దారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు కె.కృష్ణ, షేక్ సుభాని పాల్గొన్నారు.

భ్రమరాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న భ్రమరా యాజమాన్యం

పిడుగురాళ్ల: పట్టణంలోని శ్రీ భ్రమరా వర్టెక్స్ మెగా వెంచర్‌లో శనివారం సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గాలిపటాలు ఎగరవేయటం, మ్యూజికల్ ఛైర్స్, పొంగళ్లు, హరిదాసుళ్లు, చిలక జ్యోతిష్యం, గంగిరెద్దుల ఆట, ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పిడుగురాళ్ల పరిసర ప్రాంత ప్రజలు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న మహిళలకు, చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ సంక్రాంతి వేడుకలను భ్రమర హౌసింగ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు ప్రారంభించారు. అలాగే సంస్థ డైరెక్టర్లు మారం చంద్రశేఖర్, ఎంఎస్ రాజు, ఎంపీకే లక్ష్మీపతి రాజు, కోటా శైలారెడ్డి, యడ్లపల్లి మురళీ కృష్ణ, రావెళ్ల గోపాల కృష్ణ, సింగంశెట్టి సతీష్ బాబు, కాల్వకోట సాయి శంకర్ పాల్గొని బహుమతులను అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి



తహసీల్దార్ పుల్లారావును సన్మానిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలను శాంతి మార్గంలో నడిపించేందుకు ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తహసీల్దార్ కె. పుల్లారావు అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల పాస్టర్ల సంఘం సభ్యులు తహసీల్దార్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. తహసీల్దార్‌ను సన్మానించారు. అనంతరం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అంతోని, ఉపాధ్యక్షులు ప్రభుదాసు, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి జోసఫ్, సభ్యులు ఏసోబు, సుందరరావు, డేవిడ్‌రాజు పాల్గొన్నారు.